పాఠ్య ప్రణాళిక

- ఉపాధ్యాయుని పేరు : **కె. సురేష్**
- విషయము : సాంఘిక శాస్త్రము
- తరగతి : 6 వ తరగతి
- పాఠ్యాంశము : 6.7 నేటి వ్యవసాయం
- పాఠశాల పేరు : జి. ప. ఉ. పాఠశాల (బాలురు), శ్రీకాళహస్తి
- తేది : ఆగష్ట్
- కాలం : 40 నిమిషాలు
- పీలియడ్లు : 04

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
1	ప్రారంభం	**మొత్తం తరగతి కృత్యం:-** " నేటి వ్యవసాయం " అనే పాఠ్యాంశం ఆధారంగా ఆలోచింప చేసే ప్రశ్నలు అడుగుతాను (కొన్ని చిత్ర పటాలను చూపిస్తూ) 1. జీవనాధారం కొరకు ఏయే వృత్తులను చేస్తున్నారు? 2. మనకు ఆహారం ఎక్కడ నుండి లభిస్తున్నది? 3. వ్యవసాయం నేడు లాభదాయకంగ ఉందా? రైతు సుఖ సంతోషాలతో ఉన్నాడా? 4. మీకు తెలిసిన రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు? పై ప్రశ్నలకు పిల్లలు చెప్పే సమాధానాలను నల్లబల్లపై వ్రాసి చెప్పబోయే పాఠ్యాంశాన్ని " నేటి వ్యవసాయం " అని నల్లబల్లపై రాస్తాను. ఈ రోజు మనం " నేటి వ్యవసాయం " గురించి తెలుసుకుందాము.	పరిశీలన  వేరుసెనగ పంట కోత 	టీచర్ ప్లానర్
	ముఖ్యాంశాలు: భావనలు	ప్రస్తుత పీలియడ్ పథకములోని ముఖ్యాంశాలు: భావనలు: ○ వెంకటాపురం-వేరుసెనగ పంట – పాలాల్లో వ్యవసాయ కార్మికులు – చిన్న రైతులు-వెంకటాపురం- మహిళా కూలీలు- తక్కువ కూలీ- అప్పులు- లోన్లు- కూలీ రేట్లు కౌలు విధానం– విజయ్ కుమార్ -వరి కోత యంత్రం- ఒప్పందపు వ్యవసాయం – వెంకటాపురంలో చిన్న రైతులు-కూలీలు – ఆంధ్ర ప్రదేశ్ లో చిన్నరైతులు – పెద్ద రైతుతో సంభాషణ – ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయం.	అట్లాసు గ్లోబు మ్యాపులు చార్టులు ప్రాజెక్టులు ఇతర సంబంధ సాధనాలు	పాఠ్యపుస్తకములు ప్రామాణిక గ్రంథాలు వార్తా పత్రికలు స్క్రాప్ బుక్స్ జీవిత చరిత్రలు ఇతర గ్రంథాలు

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
2	విషయ అవగాహన కోసం కృత్యాలు	తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జట్లు చేస్తాను. ఒక జట్టులో 4లేదా 5 మంది ఉండేలా చూస్తాను. ఒక్కొక్క జట్టుకూ ఒక్కొక్క చర్చనీయాంశము కేటాయిస్తాను. [చ ర్చ ని యాం శా లు] ✓ చిన్న రైతులు - వెంకటాపురం ✓ ఒప్పందపు వ్యవసాయం ✓ చిన్న రైతులు – కూలీలు ✓ ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయం ✓ క్రిమి సంహారకాలు ✓ వలస ✓ కౌలు విధానం ✓ ఆహార పంటలు ✓ వాణిజ్య పంటలు ✓ ఖరీఫ్-రబి భావనలను నల్లబల్లపై రాయాలి. తరువాత ఎంపిక చేసిన ఈ విషయాలను (భావనలను) జట్లలో చర్చింప చేసి వారియొక్క వ్యక్తిగత నోట్ పుస్తకాలలో, ఈ ముఖ్యాంశాలకు చెందిన ప్రశ్నలను, వాటికి సమాధానాలను రాసుకొని జట్లవారీగా ప్రదర్శించాలి. జట్లవారీగా చెప్పిన సమాధానాలను నల్లబల్లపై రాసి, కీలక ప్రశ్నలకు విద్యార్థులు చెప్పిన సమాధానాలను పోల్చాలి. వివరించాలి.	పరిశీలన 	టీచర్ ప్లానర్ 
3	సాధ్యాంశాన్ని చదవడం - ప్రశ్నించడం ప్రశ్నించడం	○ విద్యార్థులు అందరూ వ్యక్తిగతంగా క్షుణ్ణంగా చదవమని చెప్పి అర్థంకాని పదాలను నోట్ పుస్తకంలో రాసుకోమనాలి. తరువాత వారు వ్రాసుకున్న కష్టమైన అర్థంకాని పదాలను విద్యార్థులచే చెప్పించే ప్రయత్నం చేయాలి, పిల్లలు చెప్పిన సమాధానం సరికాకపోతే వివరించాలి. ❑ కూలీల కోసం ప్రభుత్వం ఏయే పథకాలు ప్రవేశపెట్టింది? ❑ నగరాలు, పట్టణాలకు వలసపోయినవారు ఏఏ పనులు చేస్తారు? ❑ గ్రామంలో కూలీలు ఏయే రకమైన పనులు చేస్తున్నారు? ❑ సంవత్సర కాలంలో కూలీల కుటుంబాలకు దొరికే పనులు ఏవి? ❑ ఏఏ పనులకు స్త్రీ, పురుషులకు కూలీ రేట్లలో తేడాలుంటాయి? ❑ కూలీ దొరకని కాలంలో కూలీలు ఏమి చేస్తారు? ❑ వెంకటాపురంలో వ్యవసాయం అందరూ చేయడం లేదు ఎందుకు? ❑ వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గుతూ ఉంది. ఎందుకు?	జట్టుపని 	పిల్లల డైరీ

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926

<table>
<tr><th>క్ర. సం.</th><th>సోపానాలు</th><th>బోధనాభ్యసన ప్రక్రియ</th><th>మూల్యాంకన సాధనాలు</th><th>మూల్యాంకన ఆధారాలు</th></tr>
<tr>
<td>4</td>
<td>సమకాలీన అంశాలపై ప్రశ్నించడం-ప్రశ్నించడం</td>
<td>
ప్రస్తుతం మన పాఠ్యాంశానికి సంబంధించిన సమకాలీన అంశాలపై అనుబంధ ప్రశ్నలు పిల్లలచేత అడగ నివ్వాలి. లేదా ఈ సామర్థ్యాన్ని విద్యార్థులలో సాధించడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వివరిస్తాను. చర్చిస్తాను. అవి సమకాలీన అంశాలను ప్రతిబింబించాలి.

- వ్యవసాయంలో యంత్రాల వాడకం వల్ల కలిగే పరిణామాలు ఏవి?
- వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించాలి?
- పెరుగుతున్న కూలీ రేట్లు, ఎరువుల రేట్లు, క్రిమిసంహారక మందుల రేట్లు వలన వ్యవసాయం లాభదాయకం అవుతుందా?
- తూర్పు గోదావరి జిల్లాలో కోనసీమలో క్రాప్ హాలిడే ప్రకటించడానికి గల కారణాలను ఊహించగలవా?
- నేడు వ్యవసాయదారులందరూ వ్యవసాయం లాభదాయకంగా లేదని అనేక వృత్తులలో స్థిరపడిపోతున్నారు. ఇది ఎలాంటి పరిణామాలకు దారితీస్తుంది?
- జనాభా పెరుగుదలకు తగ్గ ఆహారధాన్యాలు ఉత్పత్తి జరుగుతున్నదా?
</td>
<td>
జట్టు కృత్యాలు

</td>
<td>
పిల్లల డైరీ

</td>
</tr>
<tr>
<td>5</td>
<td>విషయావగాహన సమాచార నైపుణ్యాలు</td>
<td>
పాఠ్యాంశమునందు వివిధ పేరాలను చదివించి వాటిపై ప్రశ్నించి విషయావగాహనను పరీక్షించడం. విద్యార్థులను జట్టుగా చేసి “మీ అభ్యసనను మెరుగుపరుచుకోండి.” అనే అంశం క్రింద విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నలపై చర్చింప చేయాలి.

మీగ్రామంలో వ్యవసాయ కూలీలను కలిసి క్రింది సమాచారాన్ని సేకరించండి.

<table>
<tr><th>క్ర. సం</th><th>వ్యవసాయ కూలీ పేరు</th><th>పనిదొరికే రోజులు</th><th>ఎంత కూలీ ఇస్తారు</th><th>మిగతా సమయంలో ఏమిచేస్తారు</th><th>ఇతర పనులకు ఇచ్చే కూలీ</th></tr>
<tr><td>1.</td><td></td><td></td><td></td><td></td><td></td></tr>
<tr><td>2.</td><td></td><td></td><td></td><td></td><td></td></tr>
<tr><td>3</td><td></td><td></td><td></td><td></td><td></td></tr>
<tr><td>4</td><td></td><td></td><td></td><td></td><td></td></tr>
<tr><td>5</td><td></td><td></td><td></td><td></td><td></td></tr>
</table>
</td>
<td>
జట్టు కృత్యాలు
ఇంటి పని

</td>
<td>
సంఘటన రచన
పిల్లల డైరీ

</td>
</tr>
</table>

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
6	పట నైపుణ్యాలు - ప్రాజెక్టు పని ప్రశంస - సుసంపన్నం	**విద్యార్థులను జట్లుగా చేసి జట్లలో గుర్తింపచేయడం. చర్చింపచేయడం.** ❖ భారతదేశ పటంలో ఆంధ్ర ప్రదేశ్ ను గుర్తించుము. ❖ ఆంధ్రప్రదే పటంలో మీ జిల్లాను గుర్తించండి. ❖ ఆంధ్రప్రదేశ్ పటంలో మీ జిల్లా సరిహద్దు జిల్లాలను గుర్తించండి. ❖ రమ, పద్మ, లక్ష్మమ్మలాంటి వ్యవసాయ కూలీల పట్ల రైతుల ప్రవర్తన ఎలా ఉండాలి? వారికి ఎలాంటి చేయూతనందించాలి? ❖ స్త్రీ పురుషుల కూలీ రేట్లలో తేడాలు ఎందుకు ఉన్నాయి? దీనిపై వ్యాఖ్యానించండి. ❖ వలసల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఏవి?	పరిశీలన 	పిల్లల ప్రాజెక్టులు
7	మైండ్ మ్యాపింగ్	ఇలా విద్యార్థులు తాము నేర్చుకున్న భావనలకు సంబంధించిన మైండ్ మ్యాపింగ్ ద్వారా స్వయంగా పరీక్షించుకుంటారు. నల్లబల్లపై విద్యార్థులచే చేయిస్తాను. అలాగే విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, పట నైపుణ్యాలు, ప్రాజెక్టుపని, ప్రశంసకు సంబంధించిన ప్రశ్నలు పిల్లల నోట్ బుక్స్ లో వ్రాయిస్తాను.  **క్రింది వివరాలతో వెంకటాపురంలోని ముగ్గురు రైతులను పోల్చండి** క్ర. సం | విషయం | రవి | రాము | విజయ్ కుమార్ 1. | భూమి పరిమాణం 2. | నీటి పారుదల వసతి 3 | వ్యవసాయ పనిముట్లు 4 | ఎరువుల వినియోగం 5 | పేరుసెనగ అమ్మే విధానం	పరిశీలన 	పిల్లల నోటుపుస్తకాలు 

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
8	సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు	పాఠం పూర్తి అయిన వెంటనే విద్యా ప్రమాణాల ఆధారంగా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తాను. పిల్లల స్థాయిని లిజిస్టర్ లో నమోదు చేస్తాను. స్థాయిని బట్టి 'సి' గ్రూపు వారికి తగిన కృత్యాలు తిరిగి కల్పించి 'ఎ' గ్రూపుకు వచ్చేటట్లు చూస్తాను. ❖ వెంకటాపురం గ్రామంలో వలసల నివారణకు, రైతులకు సహాయంచేయడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందని మీరు అనుకుంటున్నారు? ❖ మీ గ్రామంలో గల పెద్ద రైతు పరిస్థితులను, వెంకటాపురంలోని పెద్ద రైతు విజయ్ కుమార్ పరిస్థితులతో పోల్చండి. **క్రింది పట్టికను పూరింపుము** వ్యక్తి | వేతనపు రేట్లు | సీజన్లో కూలీ రేట్లు | సీజన్ కానప్పుడు కూలీ రేట్లు | వ్యవసాయేతర పనులలో ప్రభుత్వ పథకాల్లో చెల్లించే వేతనపు రేట్లు ఆడ మగ	నమోదు పత్రాలు 	పిల్లల నోట్ పుస్తకాలు

కీలక పదాలు

1. వలస :- ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి నివాసాన్ని మార్చుకొని వెళ్ళడాన్ని వలస వెళ్ళడం అంటారు.
2. వ్యవసాయం :- పంటలు పండించడాన్ని వ్యవసాయం అంటారు.
3. కౌలు విధానం :- భూయజమాని పొలాన్ని వేరొకరికి వ్యవసాయం చేయడానికి ఇస్తాడు. దీనికి కొంత డబ్బు గాని, ధాన్యం గాని చెల్లించాలి. ఇదే కౌలు విధానం.
4. వాణిజ్య పంటలు :- ప్రధానంగా ఆహారానికికాక అధిక లాభార్జన కోసం పండించే పంటలు. ఉదా: ప్రత్తి, పొగాకు
5. ఖరీఫ్ :- జూన్ నుండి అక్టోబర్ వరకు గల పంటకాలాన్ని ఖరీఫ్ అంటారు
6. వరి కోత యంత్రం :- వరి పంటను కోయడానికి ఉపయోగించే యంత్రాన్ని వరికోత యంత్రం అంటారు.
7. జీత భత్యాలు :- చేసిన పనికి నెల నెలా చెల్లించే ప్రతిఫలమే జీతము.
8. వడ్డీ వ్యాపారులు :- ఇచ్చిన అప్పుకు ప్రతిఫలంగా వడ్డీ వసూలు చేసే వ్యాపారులను వడ్డీ వ్యాపారులు అంటారు.
9. క్రిమి సంహారకాలు :- పంటను ఆశించిన పురుగులు, క్రిములు, తెగుళ్ళను నాశనం చేసి పంటను కాపాడే మందులు.

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926